



# దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 151 బుధవారం | 13 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5





# ఏం చేద్దాం..?

## కారును వీడి కాంగ్రెస్‌లోకి

- అనుకూలంగా ఉన్న 'రెడ్డి'లతో సంప్రదింపులు
- క్యాడర్‌ను పెంచుకునే యోచనలో అధినాయకత్వం
- గ్రామ పంచాయతీల్లో మారనున్న రిజర్వేషన్లు
- వలస నేతలు రావొద్దంటున్న క్యాడర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంతర్మథనంలో పడ్డారు. ఆ పార్టీ అధికారంలో లేకపోవడంతోపాటు స్థానికంగా ఎవరూ గెలవకపోవడంతో తమ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని కింది స్థాయి నేతలు మదనపడుతున్నారు. ఎన్నికల్లో పరాజయం పాలైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ క్యాడర్‌తో అంటీ ముట్టనట్లు వ్యవహరించడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన కొందరు చైర్మన్‌లతో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, కాంట్రాక్టర్లు తమ గాడ్ ఫాదర్‌ల సహకారంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా సీనియర్ లీడర్లతో మంతనాలు జరుపుతున్నారు. అయితే ఇప్పటి వరకు పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కోరుతోంది.

- వరంగల్ వాయిస్, డోర్నకల్

వివరాలు 2లో..

# దారి దోపిడీ

- యువకుడిపై ముగ్గురు దాడి
- చికిత్స పొందుతూ మృతి
- వరంగల్ బస్టాండ్ సమీపంలో సంఘటన




# మేడారం జాతరకు నిధులు కేటాయించండి



## సీఎంకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వినతి

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 21నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. జాతర స్థలాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు యాత్రికులకు షాపింగ్ కాంప్లెక్స్, విశ్రాంతి గదులు, తాగునీటి నిర్మాణాలు, మండపం వంటి శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అట్టి పనులు చేపట్టేందుకు బడ్జెట్ మంజూరు కోసం శాఖల వారీగా ఆమోదించిన ప్రతిపాదనను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందచేశారు.

- వరంగల్ వాయిస్, కాశిబుగ్గ




# ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి హామీ

# ఏం చేద్దాం..?




**కారును వీడి కాంగ్రెస్ లోకి**

**అనుకూలంగా ఉన్న 'రెడ్డి'లతో సంప్రదింపులు**

**క్యాడర్ ను పెంచుకునే యోచనలో అధినాయకత్వం**

**గ్రామ పంచాయతీల్లో మారనున్న రిజర్వేషన్లు**

**పార్టీలోకి వలసలొద్దంటున్న క్యాడర్**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను బలపరిచిన సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ శాఖల చైర్మన్ లు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల డోర్నకల్ నుంచి విజయం సాధించిన ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ తో పాటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డితో వీరు మంతనాలు జరుపుతున్నారు. తమ గాడ్ ఫాదర్ ల అండదండలతో పావులు కదుపుతున్నారు. ఇక్కడ..అక్కడ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఇంతకాలం తాము చేసిన వివిధ పనుల బిల్లును వెంటనే రావని, వాటి చెల్లింపు ఆలస్యం అవుతుందని గ్రహించిన కాంట్రాక్టర్లుసైతం బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాయత్తమవుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న 'రెడ్డి'లతో సంప్రదింపులు జరుపుతున్నారు.

**కొత్త వారొద్దు..**

అయితే అధికారం చేపట్టిన తర్వాత పార్టీ మారే వ్యక్తులను స్వాగతించొద్దని కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు వాయిస్ పెంచుతున్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ జెండా మోసామని, అధికారంలోకి వచ్చేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడ్డామంటున్నారు. వీరినే పార్టీ అధిష్ఠానం గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా చెలామణి అవుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. కొత్త వారిని చేర్చుకుంటే పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మొదలవుతాయని, వర్గాలుగా విడిపోయి తన్నుకుంటారంటూ సూచిస్తున్నారు. ఇది పార్టీకి నష్టమంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇప్పటికే వారిని వద్దనుకున్నారని గుర్తు చేస్తున్నారు. ప్రజా ఆగ్రహం ఉన్న నాయకులతో పార్టీకి నష్టం తప్ప లాభం లేదని ఎమ్మెల్యేలకు సూచిస్తున్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి సర్పంచ్, కౌన్సిలర్ తో పాటు ఇతరు నామినేట్ పదవులు ఇవ్వమని పార్టీ తీర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**జీపీలకు కొత్త రిజర్వేషన్లు..!**

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు కొత్త రిజర్వేషన్లు అమలవుతాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నాయి. 31 జనవరి, 2024 తో పంచాయతీ పాలకవర్గం గడువు ముగుస్తోంది. అయితే మార్చి నెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. దీంతో మే తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరగవచ్చంటూ ఊహగాణాలు వినిపిస్తున్నాయి. కాలానుగునంగా ఎన్నికల షెడ్యూల్ విడదల కాకుంటే ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా మేజార్టీ స్థానాల్లో రిజర్వేషన్లలో మార్పులు జరిగే అవకాశం కనబడుతోంది.

## దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దివ్యాంగులు శారీరకంగా, మానసికంగా ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను బుధవారం డీడబ్ల్యుఓ శారద, డీవైఎస్ ఓ సత్యవాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన క్రీడీ పోటీలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు బుధవారం ఓ సిటీ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డీడబ్ల్యు ఓ ఎం.శారద మాట్లాడుతూ క్రీడలు దివ్యాంగుల్లో మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యాన్ని నింపుతాయన్నారు. 10 నుంచి 16 సంవత్సరాలలోపు జూనియర్ విభాగం, 17 నుంచి 35 సంవత్సరాలలోపు సీనియర్ విభాగంగా గుర్తించి దివ్యాంగులకు పరుగు పందాలు, జావలిన్ త్రో, షాట్ పుట్, క్యారమ్స్, చెస్ వంటి క్రీడలు నిర్వహించామన్నారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సహకారంతో క్రీడాకారులందరికీ మధ్యాహ్న భోజనం అందించడం జరిగిందన్నారు. డీఎంహెచ్ ఓ వెంకట రమణ సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ కార్తీక్, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్స్ అంబటి రాజేందర్, బండి చక్రపాణి, సతీష్, రాజు, రవీందర్, వెంకటేశ్వర్లు, పీఈటీలు, 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత వైద్య పరీక్షలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్మైల్ ఫౌండేషన్ హెల్త్ ఆర్గనైజేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హనుమకొండలోని షిరిడి సాయిబాబా మందిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మతుకుమల్లి హరగొపాల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కమలాకర్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరం ఉన్న వారికి ఉచితంగానే మందులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

**ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి హామీ**





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపుపొందిన ఎమ్మెల్యేలను బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో కమిటీ బాద్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలకు పుష్పగుచ్చాల్న అందజేసి, శాలువాలను కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడుతూ జర్నలిస్టులతో ఎల్లప్పుడూ స్నేహసంబంధాలు కొనసాగుతాయన్నారు. గ్రేటర్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు త్వరలో ప్రెస్ క్లబ్ కు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ కోశాధికారి బోల్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీనివాస్, అల్లం రాజేశ్ వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, దొమ్మటి శ్రీకాంత్, జె.ఆంజనేయులు, నయీంపాష, కమటం వేణుగోపాల్, మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవుడికి అమావాస్య పూజలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నర్సంపేట రోడ్ లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయ ఆవరణలోని స్వర్ణాకర్షణ కాలభైరవుడికి అమావాస్య సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వర్యా సురేష్ కుమార్, జంగం ప్రభాకర్, గూడ శారద, ఆలయ అర్చకులు గంప శ్రవణ్ కుమార్, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## పాగాల సంపత్ రెడ్డి సంతాప సభ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** భారత రాష్ట్ర సమితి జిల్లా పార్టీ అధ్యక్షుడు, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి సంతాప సభ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాగాల సంపత్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కడియం శ్రీహరి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, గాంధీ నాయక్, హనుమకొండ ఎంపీపీ డాక్టర్ సుధీర్ బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్వర్గీయ పాగాల సంపత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం రాత్రి యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో మీరు త్వరితగతిన కోలుకొని ప్రజా సేవకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా రవిచంద్ర సీఎం కేసీఆర్ ను కోరారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని పెద్ద తూండ్ల గ్రామంలో బుధవారం కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేడీసీసీ మేనేజర్ వెంకట రాజం సైబర్ నేరాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, పీఎం ఎస్బీవై, పీఎం జేజేబీవై పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, సర్పంచ్ విజయ నాగేశ్వర రావు, ఏపీఎం, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిట్యాల రమేష్ బాబుకు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చింత నెక్కొండ ఉన్నత పాఠశాలలో ఐదు సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు చిట్యాల రమేష్ బాబును పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ శ్రీ లింగారెడ్డి, ముఖ్య అతిథిగా సీనియర్ ఉపాధ్యాయిని హైమావతి,ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు అంజయ్య అధ్యక్షతన చింత నెక్కొండ సర్పంచ్ సుష్మా మహేష్ హాజరై రమేష్ బాబు సేవలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకొని భావోద్వేగానికి గురయ్యారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్,హనుమకొండ :** వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మాదిరిగా క్రీడారంగంలోనూ దివ్యాంగులు ముందుకెళ్తున్నారని అన్నారు. దివ్యాంగులు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చి జిల్లా సంక్షేమ శాఖ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వైకల్యాన్ని అధిగమించేలా దివ్యాంగులను ఉత్సాహపరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ క్రీడలు మనలోని శక్తిని, ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు క్రీడా పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొంటుండడం అభినందనీయమన్నారు. ఈ నెల 15న హనుమకొండ



అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న దివ్యాంగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. వేడుకలకు దివ్యాంగులు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా, పరుగు, షాట్ పుట్, జావెలిన్ త్రో, చెస్, క్యారమ్స్, తదితర క్రీడా పోటీల్లో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ.అజీజ్ ఖాన్, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఈవీ.శ్రీనివాసరావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు బిల్లా మహేందర్, సురేష్, ధనుంజయ, తదితరులతో పాటు మల్లికాంబ మనోవికాస కేంద్రం, బన్ను మనోవికాస కేంద్రం, శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాల, స్పందన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పానుగంటి యాదగిరి తల్లి పానుగంటి కొండమ్మ (65)బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కరాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం చారితో కలిసి కొండమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు కన్న యాదగిరి, మునుగొండ పరశురాములు, మాసుపాటి బుగ్గయ్య, పానుగంటి యాదయ్య, పానుగంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా నిర్వహిస్తున్న క్లీన్ టాయిలెట్స్ క్యాంపెయిన్ కార్యక్రమంలో బుధవారం పట్టణంలోని వివేకానంద సెంటర్ లోని పబ్లిక్ టాయిలెట్స్ వద్ద ముగ్గులు వేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు, వేరే ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకోవాలని, పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, మెప్మా డీఎంసీ విజయ, సానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీహరి, ఈఈ క్రాంతి, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# సైలాని బాబా దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

### ప్రత్యేక ప్రార్ధనలు చేసిన రేవూరి, నాగరాజు

**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగులాపూర్ వద్ద ఉన్న సైలాని బాబా దర్గాను బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజులు దర్శించుకొని చాదర్ కప్పి పీఠాధిపతులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా దర్గాకు వచ్చిన రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు లకు దర్గా పీఠాధిపతులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజులు మాట్లాడుతూ సైలాని బాబా దర్గాకు సుమారు 50సంవత్సరాల చరిత్ర ఉందని, ఈ దర్గాకు కులాలకు, మతాలకు అతీతంగా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తుండడం విశేషమన్నారు. ఈ దర్గా పట్ల మంచి జరుగుతుందనే విశ్వాసం నమ్మకం అన్ని వర్గాల ప్రజలకు ఉందని, పిల్లలు కాని వారు అనారోగ్యంతో ఉన్నవారు చదువులు, ఉద్యోగాల కోసం వచ్చే భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయనే విశ్వాసం ఉందని, ముఖ్యంగా ప్రతి సంవత్సరం గంధం జాతర ఘనంగా నిర్వహించడం ఈ దర్గా ప్రాముఖ్యత అని వారు అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ప్రజల



నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడమే కాకుండా వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాల వారిని గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని టీపీటీఎఫ్ భవనంలో సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నూతన ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా త్వరలో మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా డిసెంబర్ నెల టీపీటీఎఫ్ డివిజన్ స్థాయి సభ సమావేశం ఏర్పాటు చేయాలని, అందుకు తొర్రూరు, పెద్ద వంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, నరసింహుల పేట మండలాల బాధ్యులకు తగు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, పెద్ద వంగర మండల అధ్యక్షుడు సీహెచ్.సతీష్, సీనియర్ కార్యకర్తలు జివెంకట్రాం నరసయ్య, కొండం జనార్ధన్, పి.రవీందర్ రెడ్డి, కె.రమేష్, చందా రవీందర్, భోగ సంపత్ పాల్గొన్నారు.

## 17న అయ్యప్ప మహా పడిపూజ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 17న ఉర్సు బొడ్రాయి వద్ద శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో జరుగు మహా పడిపూజ మహా అన్నదాన కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు భారీ సంఖ్యలో హాజరు కావాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. విశ్వరూప అయ్యప్ప పరపతి సంఘం అధ్యక్షుడు వనం మధు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శివాంజనేయ దేవాలయం వద్ద 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పోస్టర్ ను ఆవిష్కరించారు. 41 రోజులు అయ్యప్ప స్వాములు కఠినమైన నియమాలతో, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం వలన స్వామివారి కృప పొంది కోర్కెలు నెరవేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ శివాంజనేయ ప్రధాన అర్చకులు వేద పండితులు వెలిదే అనంతమూర్తి శర్మ, అయ్యప్ప పడిపూజ నిర్వాహకులు వనం మధు, మిట్టపెల్లి మహేష్, వనం కుమారస్వామి, అడెపు రఘు, అవునూరి రామ్మూర్తి, గడ్డం శ్రీనివాస్, అయ్యప్ప బృందం పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వారి స్వగృహంలో బుధవారం మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ ల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు గాను వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు స్వీట్స్ పంచి, పుష్ప గుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకురాలు సోమ లక్ష్మి-నరేష్ , 37వ డివిజన్ కార్యకర్త షేక్ అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చలి పంజా



**వరంగల్ వాయిస్, మల్హర్ :** గ్రామాల్లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతుంది.గత వారం తుఫాన్ ప్రభావంతో చిరు జల్లులు తోడు ఈదురు గాలులు బలంగా వీయడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తాజాగా తుఫాన్ ప్రభావం తగ్గినప్పటికీ చలి తీవ్రత అంతకంతకూ పెరగడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పది గంటల వరకు పొగ మంచు కప్పేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు పొగ మంచు వల్ల గ్రామాల్లో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ఉదయం 10గంటల వరకు పొగ మంచు ఉండటం సాయంత్రం 5వరకే చీకట్లు కమ్ముకోవడంతో రోజు వారి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. రాత్రి చలి తీవ్రతకు పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు పీఏసీఎస్ చైర్మన్ శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావు బుధవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ శ్రీధర్ బాబును కలవడంతో ఆయన తొందరలోనే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా ఆయన రాకను కొందరు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం.

## ఎమ్మెల్యే నాయినికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికైన నాయిని రాజేందర్ రెడ్డిని సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ టీఎన్జీవోస్ యూనియన్ హనుమకొండ జిల్లా తరపున మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట రాజు, బక్క సరళ, జిల్లా అధ్యక్షురాలు సరస్వతీ, సుష్మచంద్ర, మనోహర హేమలత, సంధ్యారెడ్డి, కళావతి, మమత, మంగళ గౌరీ, వై.రమా, స్వరూప, శారద, రమాదేవి, వాణీ, విజయ శీల పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీ మాలోత్ కవిత



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన తన వ్యక్తిగత సిబ్బంది రాజశేఖర్ కూతురు చెవులు కుట్టించే కార్యక్రమం, జన్మదిన వేడుకకు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, నల్లని నవీన్ రావు, పొన్నాల యుగేందర్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ బరిలో పంజా కల్పన..?



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన పంజా కల్పన త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయవచ్చనే ప్రచారం జరుగుతుంది. 17 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వర్తించడంతో పాటు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన పంజా కల్పన సమాజ సేవ చేయాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో 25 సంవత్సరాల తన సర్వీస్ గల ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యజించి, గత ఐదేళ్ళుగా సమాజ సేవే పరమావధిగా ముందుకెళ్తున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ కు కోఆర్డినేటర్ గా సేవలందించి పాలకుర్తి నియోజకవర్గం, ఇతర నియోజకవర్గాల్లోని మండలాలకు చెందిన ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షలకు తర్ఫీదునిచ్చారు. వారిని ముందంజలో ఉంచడంలో ఈమె చాలా కృషి చేశారు. అదేవిధంగా మహిళా సాధికారత కోసం తన వంతు సహకారం అందిస్తూ వారి సంక్షేమానికి తనకు తోచిన విధంగా తోడ్పాటును అందిస్తున్నారు. ఇలాంటి నిస్వార్థ ప్రజా సేవకులు సమాజానికి ఎంతో అవసరమని అందులో భాగంగానే వరంగల్ పార్లమెంటు స్థానానికి పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారని తొర్రూరు డివిజన్, చుట్టుపక్కల నియోజవర్గ మేధావులు, విద్యావేత్తలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, రాజకీయ విశ్లేషకులు పలువురు చర్చించుకుంటున్నారు.

## ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ జిల్లా, ఫాతిమా నగర్ లోని బిషప్ హౌస్ లో ప్రీ క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ ఊడుముల బాలా నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబెర్ ఈవీ శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు నాయిని లాక్ష్మా రెడ్డి, సంగాల ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబెర్ ఈవీ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన త్రిశూల్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** గ్రేటర్ వరంగల్ 53వ డివిజన్ విజయ గణపతి నగర్ రోడ్ నెంబర్ 4ఏకి చెందిన అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ త్రిశూల్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్రిశూల్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని, మాల కులస్తుల అభ్యున్నతికి, అభివృద్ధికి తోడ్పడాలని కోరినట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువు కోసం సాయం చేయాలని, మాల కులస్తుల ఎదుగుదలకు కృషి చేయాలని కోరామన్నారు. ఈ సందర్భంగా త్రిశూల్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. పూల బొకేతో హార్థిక శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల జరిగిన ఎన్నికలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా బుధవారం హనుమకొండలోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో జర్నలిస్టులు బొల్లేపల్లి అశోక్, సిద్ధోజు రాకేష్ , ఇండ్ల కమల్ కుమార్, పెరుమాళ్ల సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## పోచమ్మకు మొక్కులు చెల్లించిన ఎంపీటీసీ



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అలాగే మంథని నియోజకవర్గంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల గురువారం కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లతో కలిసి ఉట్లపల్లి పోచమ్మ వద్ద మొక్కులు చెల్లించుకొని చీరా సారే సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనకు ప్రజలు ఓటు అనే అస్త్రంతో బుద్ధి చెప్పడంతో పాటు ప్రజా పాలన కు నాంది పలికారని తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న మంథని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వారం రోజులోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి రూ.10లక్షల ఉచిత వైద్య సేవలు పెంపు, రైతు భరోసా అమలుపరిచారని అన్నారు. అలాగే ఉద్యమకారులపై పెట్టిన కేసు ఎత్తివేశారు. రానున్న రోజుల్లో ప్రజాపాలన అందిస్తామని అన్నారు.

## ఎమ్మెల్యే నాయినిని కలిసిన అఖిల్ పాషా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ మైనార్టీ సంక్షేమ సమాఖ్య (టీఎండబ్ల్యూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అఖిల్ పాషా బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విజయం సాధించినందుకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంలో ముస్లింలు ఏక పక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్, మజహర్ హుస్సేన్, విద్యా నాయకుడు మహ్మద్ ఆబిద్ నవాజ్, న్యాయవాది సతీష్ ఉన్నారు.

# కానిస్టేబుల్ అలీని అభినందించిన సీపీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడిన నిందితుల సమాచారమందించి నిందితులను పట్టుకొవడంలో సహకరిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ అలీని అభినందిస్తు తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన ఉన్నత పోలీసు అధికారులు పంపించిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కానిస్టేబుల్ అలీకి పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే మట్వాడా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మీర్ మహమ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సప్ గ్రూప్‌లో సభ్యుడు కావడంతో దేశంలో జరిగే నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నిందితుల సమాచారంతో పాటు, సీసీ కెమెరా దృష్యాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు గ్రూప్‌లో పోస్టు చేసేవారు. ఈ గ్రూప్‌లోని సభ్యులను సంబంధిత నేరాలకు సంబంధించి ఎమైనా సమాచారం తమ ఉంటే నేరం జరిగిన పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారాన్ని అందజేసి నేరస్తులను పట్టుకోవడంలో సహకరించేవారు. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కొటావలి పోలీస్ స్టేషన్ పరిధిలో దృష్టి మరల్చి రూ.14 లక్షల చోరీ చేసిన సంఘటనతో పాటు, తమిళనాడు రాష్ట్ర ఈరోడ్ పోలీస్ స్టేషన పరిధిలో ఎనిమిది వందల గ్రాముల బంగారు నగలు చోరీకి సంబంధించి రెండు రాష్ట్రాలకు చెందిన పోలీస్ అధికారులు నేరం జరిగిన ప్రదేశాల్లోని సీసీ కెమెరాల దృష్యాలను జాతీయ స్థాయి క్రైమ్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు. ఈ దృశ్యాలను పరిశీలించిన కానిస్టేబుల్ అలీ నిందితులను గుర్తించి వారి పూర్తి వివరాలను సేకరించి సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారంతో ఇవ్వడంలో తమిళనాడు, ఛత్తీస్ గఢ్ పోలీసులు అలీ ఇచ్చిన సమాచారంతో నిందితులను పట్టుకొని చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్నారు. దీంతో నిందితులను పట్టుకోవడంలో సహకరించినందుకు గాను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్‌నందన్ జిల్లా సీనియర్ ఎస్పీ అభిషేక్ మీనా, ఈరోడ్ ఎస్పీ అనిల్ కుమార్‌తో పాటు, నేరస్తులను పట్టుకొవడంలో సహకరించినందుకు గాను 2023 సంవత్సరానికి అలీకి కోయంబత్తూరు రేంజ్ డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఏ.శ్రావణసాయి సుందర్ అలీని అభినందిస్తు ప్రశంస పత్రాలను వరంగల్ కమిషనరేట్ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి తమకు అప్పగించిన పనులను తనవంతు భాధ్యతగా గుర్తించి విధులు నిర్వహిస్తే వ్యక్తిగత గుర్తింపుతో పాటు తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని తెలుపుతూ అలీని అభినందించడంత పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం హసన్ పర్తి మండలం, గంటూరుపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాన్ని గంటూరుపల్లి గ్రామ సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్ క్రాస్ హనుమకొండ పాలకవర్గానికి కృత్ఞతలు తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జి.కిషన్ రావు, డా.టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, సతీష్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు పెద్ది మల్లారెడ్డి, కె.సమ్మిరెడ్డి, కె. మడవై, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఈనెల 14న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏల ఐడీల గురించి, జీతాలపై, దూర ప్రాంతాల వారి గురించి, పీహెచ్ సీ వర్కర్ల, వారసత్వ ఉద్యోగాలు, సమ్మె కాలంల చెల్లించాల్సిన జీతం, 33శాతం పీఆర్సీలపై ప్రస్తావించి తమకు న్యాయం చేసే విధంగా చూడాలని వీఆర్ఏలు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు వినతిపత్తరం అందజేశారు. దీనిపై డోర్నకల్ నియోజకవర్గ నూతన శాసనసభ్యుడు జే.రామచంద్రు నాయక్ సానుకూలంగా స్పందించి రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియపరచి అసెంబ్లీలో మీ సమస్యల పరిష్కారం గురించి గళమెత్తుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఉస్సేన్ తూళ్ల, వీఆర్ఏలు నాగమణి, వినయ్, రాజు, నాగరాజు, తిరుపయ్య, ప్రణయ్, విజయ, ఖాదర్, సురేష్, తదితులు పాల్గొన్నారు.

## పాగాల సంపత్ రెడ్డి చిత్రపటానికి వారాల రమేష్ యాదవ్ నివాళి



**వరంగల్ వాయిస్, స్టేషన్‌ఘన్‌పూర్ :** చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి గారి సంతాప సభ కార్యక్రమంలో రఘునాథపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఎంసీ డైరెక్టర్ శివరాత్రి రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ జోగు శ్రీకాంత్, ముప్పిడి శ్రీను, గైని శ్రీనివాస్, మేడే అశోక్, బల్నే రవీందర్, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంకితభావంతో సేవలందించాలి

## ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. ఎన్నికలలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. ఇలాగే మున్ముందు ఇదే శక్తితో విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్స్ లో అమలు పరిచే 17 ఫంక్షన్ వర్టికల్స్ పై ఆయా సంబంధిత వర్టికల్ ఇంచార్జి అధికారితో మాట్లాడించి లోటు పాట్ల గురించి చర్చించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో అన్ని ఫంక్షన్ వర్టికల్ అమలు అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా రెసిప్షన్ సెంటర్, ఈ-కప్ రైటర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ చేయు విధులపై మాట్లాడారు. తరచూ నేరాలకు పాల్పడే నిందితులను బైండోవర్ చేయాలన్నారు. విచారణ/దర్యాప్తు లో ఉన్న కేసులను త్వరగా ఛేదించాలి ఆదేశించారు. ఈ-చలాన్ విధానంలో నమోదైన కేసులలో జరిమానాల రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. పోలీస్టేషన్ల వారీగా పోలీసు అధికారులను గతంలో పోలీస్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి అందుకు గల కారణాలను తెలుసుకొని వాటిలో మరింత ముందుకు వెళ్లుటకు



తగు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు మధ్యలో ఉన్న కేసులను త్వరగా ఛేదించాలని, కోర్ట్ సమ్మన్స్ ను డేట్ టు డేట్ సర్వ్ చేయాలని, కేసులు నమోదైన వెంటనే ఛార్జ్ షీట్ లను కోర్టులో దాఖలు చేసి కోర్ట్ క్యాలెండర్ నెంబర్లను పొందాలని, ఎఫ్ ఎస్ ఎల్ (ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్) రిపోర్ట్స్ పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని, సీఐలు ప్రతి వారం పోలీస్ స్టేషన్లను సందర్శించి నేర సమీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన %జజజ% ( సె%శీ%ట్రల్ కంప్లైంట్ సెల్ ) ఫిర్యాదులను అన్నింటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ఆన్ లైన్ మోసాలకు సంబంధించిన కేసుల ఛేదనలో సైబర్ క్రైమ్ టీం సహాయం తీసుకొని నేరం జరిగిన రెండు, మూడు రోజులలో ఆ కేసులను ఛేదించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీసు కళాబృందం కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్, నేను సైతం, షీ టీంల కార్యక్రమాల ద్వారా డయల్ 100, మహిళలపై జరిగే నేరాల గురించి, మూఢనమ్మకాలు, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలపై వివిధ చట్టాలు, ఆత్మహత్యలు, చెడు అలవాట్లు లాంటి పలు విషయాల పట్ల ప్రజలకు గ్రామాలలో, కళాశాల, పాఠశాలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ నెలవారి సమీక్షా సమావేశంలో జిల్లా ఆదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు తీర్థల సత్యనారాయణ, వెంకటేశ్వరా బాబు, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ బీ సీఐ బాలాజీ వరప్రసాద్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డీసీఆర్ బీ సీఐ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ ను బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కొలుకొని ప్రజాజీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే దొంతికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ఇటీవల జరిగిన ఎన్నికలలో నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందిన సందర్భంగా బుధవారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో బుధవారం పలువురు కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్కంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు దౌడు భాస్కర్, పసునూటి శ్రీకాంత్, గుర్రాల బుచ్చిరెడ్డి, ఆముదాల సంపత్ దొందికి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# పరకాల అభివృద్ధిలో ముందుండేలా కృషి చేస్తా

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :**పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం పరకాల పట్టణానికి చెందిన వ్యాపార, వాణిజ్యవేత్తలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశం నిర్వహించారు. పరకాల పట్టణాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారితో చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యాపార వాణిజ్య వేత్తలు నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పరకాల పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను వివరిస్తూ పరకాల పట్టణాన్ని ముఖ్య పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల వికాస కేంద్రంగా, పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వ్యాపార, వాణిజ్యవేత్తలు వినతిపత్రం అందజేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి వారి సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ వ్యాపార వాణిజ్య వేత్తల సహకారంతో పరకాల పట్టణంలోని అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మీరు అందించే సలహాలు, సూచనలకు అనుగుణంగా అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చి నగర స్థాయిలో పరకాల పట్టణాన్ని ముఖ్య పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల వికాస కేంద్రంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అభివృద్ధిలో ముందు ఉండేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



**వరంగల్ వాయిస్, రఘునాథ్‌పల్లి :** మండల కేంద్రంలోని ఎస్ఎస్ నెంబర్ 15లో గల ట్రాన్స్ ఫార్మర్ నుంచి వచ్చే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఏఈ, లైన్ మెన్ లకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది రోజుల క్రితం ఏఈకి ఫోన్ చేసి పరిస్థితి వివరించగా తను లైన్ మెన్ కు చెప్తానని చెప్పి ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నదాతలు వాపోయారు.

# శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల పరిధిలో గల ముప్పారం గ్రామంలోని శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సందర్శించారు. శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర వారికి స్వాగతం పలికి ఆలయం చరిత్ర గురించి, గత రెండు సంవత్సరాల నుంచి ఆలయంలో జరుగుతున్న భక్తుల పూజ కార్యక్రమాలను వివరించారు. ఈ మధ్య కాలంలో పూర్తైన శ్రీ ముఖ్యనాథస్వామి వారి పునఃప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం గురించి వారికి వివరించారు. అదే విధంగా ప్రకృతి పరంగా ఎంతో సుందరంగా చెరువు, ముఖ్యనాథస్వామి క్షేత్రం వాటితో పాటుగా విశాలంగా ఇనుపరాతి గట్లు ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే గొప్ప పర్యాటక ప్రదేశంగా మారుతుందని, అందుకు మీ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ముప్పారం గ్రామ ప్రజలు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా సత్కరించి శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం జ్ఞాపిక అందజేశారు. తర్వాత ప్రావీణ్య ఆధ్వర్యంలో ఎవరెస్ట్ అధిరోహణ గ్రహీతలు అన్విత, పూర్ణ, అఖిల్, ముప్పారం ఇనుపరాతి గట్లపై ట్రెక్కింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం కమిటీ సభ్యులు ఎతిరాజుల యాదగిరి, నరసింహ స్వామి, మారవేని యాదగిరి, సులుగూరి భిక్షపతి, గజవెల్లి శ్రీనివాస్, ఎతిరాజుల డిష్ మల్లయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు బండి బలరామ్, రతన్ లాల్, ఫారెస్ట్ వాచర్ కమలాకర్, తోకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదైంది. శామీర్ పేట పీఎస్ లో మల్లారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు పోలీసులు. గిరిజనులు భూములు కబ్జా చేశారని మాజీ మంత్రి మల్లారెడ్డిపై ఫిర్యాదు చేశారు. 47ఎకరాల భూమిని కబ్జా చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఎన్నికల సమయంలో రాత్రిక రాత్రే భూములను కబ్జా చేశారని, అదే రోజు రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో మల్లారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు స్థానిక ఎమ్మార్వోపైన కూడా కేసు నమోదు చేశారు. మొత్తం నాలుగు సెక్షన్ల కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు.

# సలార్ వర్సెస్ డంకీ

ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అతి పెద్ద వార్ కి మరో వారం రోజుల్లో తెర లేవనున్న విషయం తెల్సిందే. సలార్ మరియు డంకీ సినిమాలు క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సినిమాలు కూడా వెయ్యి కోట్ల వసూళ్లు సాధించగల సత్తా ఉన్న సినిమాలు అనడంలో సందేహం లేదు. కానీ పోటీ వల్ల కచ్చితంగా డ్యామేజీ తప్పదు అంటున్నారు. ప్రభాస్ హీరోగా కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్  నీల్ రూపొందించిన సలార్ సినిమా ప్రీ రిలీజ్ బజ్ విషయంలో డంకీ పై పైచేయి సాధించినట్లుగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. సినిమా ట్రైలర్ కి వచ్చిన రెస్పాన్స్ మరియు సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఇలా అన్ని విషయాల్లో కూడా డంకీ పై సలార్ పై చేయి సాధించినట్లుగానే కనిపిస్తోంది. ఇదే సమయంలో డంకీ సినిమా కి ఒక బ్యాడ్ సెంటిమెంట్ భయపెడుతోంది. గతంలో షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన జీరో సినిమా కేజీఎఫ్ కి పోటీగా వచ్చిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ ముందు జీరో సినిమా తేలిపోయింది. అంతే కాకుండా ఆ సినిమా తో షారుఖ్ జీరో అయ్యాడంటూ చాలామంది కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించిన సలార్ సినిమాకి షారుఖ్ ఖాన్ డంకీ సినిమా పోటీ పడబోతుంది. జీరో సెంటిమెంట్ రిపీట్ అయ్యి డంకీ సినిమా ఫ్లాప్ అయ్యే పరిస్థితి ఉందంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.





# జూనియర్‌తో .. నాకు ఓకే

గడిచిన రెండు వారాలుగా దేశాన్ని ఉపేస్తున్న చిత్రం యానిమల్. ఇప్పటికే రూ.800 కోట్ల కలెక్షన్ల మార్కు దాటి సంచలనాలు సృష్టిస్తున్న ఈ చిత్రం జెట్ స్పీడుగా రూ.వెయ్యి కొట్ల వైపు దూసుకెళుతున్నది. ఈ సినిమా ఎంత చర్చనీయాంశం అయిందో ఇందులో నటించిన వారికి అంతే పేరొచ్చింది. ముఖ్యంగా ఇందులో కథానాయికగా చేసిన రష్మిక కన్నా జోయా అనే చిన్న గెస్ట్ రోల్‌లో రణబీర్‌కపూర్ తో రోమాన్స్, ఇంటిమేట్ సీన్స్ చేసిన త్రిప్తి డిమ్రికి నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ వచ్చేసింది. అంతేకాక ఐఎండీబీలో పాపులర్ నటి జాబితాలో ఫస్ట్ ప్లేస్ కొట్టేసింది. ఇదిలాఉండగా త్రిప్టి డిమ్రి ఆ చిత్రంలో నటిస్తుందని, ఈ చిత్రంలో నటిస్తుందంటూ అన్ని ఇండస్ట్రీలో సోషల్‌మీడియా రూమర్స్ వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో అమె ఇటీవల ఓ మీడియాతో మాట్లాడుతూ నాకు ఏ ఇండస్టీ నుంచి అవకాశాలు రాలేదని, వాటి కోసం ఎదురు చూస్తున్నానని స్పష్టం చేసింది. నాకు సౌత్‌లో జూ.ఎన్టీఆర్ తో కలిసి నటించాలని ఉందని అందుకు ఛాన్స్ కోసం చూస్తున్నానని అ అవకాశాన్ని అసలు వదులుకోనని అన్నది. యానిమల్ సినిమా గురించి సినిమాలో నేను నటించిన సన్నివేశాలను చూసి నా తల్లిదండ్రులు షాక్ అయ్యారని వారికి ఇది జాబ్‌లో భాగంగా చేశానని చెప్పానని ఆయిన ఇంకా వారు షాక్‌లోనే ఉన్నారని తెలిపింది. నేను సినిమా కోసం చాలా కష్టపడ్డానని ఇప్పుడు నా పాత్ర సక్సెస్ అయి నేను ఊహించనంత పేరు తీసుకువచ్చిందని అన్నారు. ఇదిలాఉండగా ఈ సినిమా అనంతరం సోషల్ మీడియాలో అమ్మడి ఫాలోవర్స్ సంఖ్య 600కే నుంచి ఒక్కసారిగా 35 లక్షలకు చేరడం గమనార్హం.







## నా భర్త సహకరించడం లేదు..

అనసూయ భరద్వాజ్ పోస్ట్స్ సోషల్ మీడియాలో ఆసక్తి రేపుతుంటాయి. ఆమె చెప్పదల్చుకున్నది నిర్మొహమాటంగా చెప్పేస్తారు. బుల్లి తెరకు గుడ్ బై చెప్పి వెండితెరపై హంగామా చేస్తున్న ఈ అమ్మడు ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప-2 లో నటిస్తుంది. తాజా ఇంటర్వ్యూలో అనుసూయ పలు విషయాలు పంచుకుంది. తన అత్తగారిది బీహార్ అని, అక్కడ సంప్రదాయలు కూడా ఎక్కువని పది మందిలో ఉన్నప్పుడు కొంగు కప్పుకుని ఉండాలని, తనకు పిల్లలంటే చాలా ఇష్టం అని అన్నారు. తనకు ఆడపిల్లలను కనాలని ఉందని అత్తగారికి సిగ్గు విడిచి చెప్పానన్నారు. తన మాట వినగానే తనపై అత్తగారు కోప్పడ్డారని తెలిపింది. నాకు అమ్మాయిని కనాలనీ ఉంది కానీ నా భర్త సహకరించడం లేదంటూ బోల్డ్ గా చెప్పింది.

# దారి దోపిడీ

**యువకుడిపై ముగ్గురు దాడి**

**చికిత్స పొందుతూ మృతి**

**వరంగల్ బస్టాండ్ సమీపంలో సంఘటన**



**వరంగల్ వాయిస్, వరంగల్ క్రైం :** నగరంలోని కాశిబుగ్గ ప్రాంతంలోని శాంతినగర్ కు చెందిన యువకుడు ఏకెళ్ళి రాకేష్ (డబ్బు) పై గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి తీవ్రంగా గాయపర్చడంతోపాటు బంగారు గొలుసు, ఉంగరాలు, డబ్బు దోచుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెలితే రాకేష్ ఈ నెల 5వ తేదీ మధ్య రాత్రి వరంగల్ బస్టాండ్ నుంచి కాలిబాటన ఇంటికి వెలుతుండగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం సమీపంలో ముగ్గురు ఆకతాయిలు అడ్డగించి దాడికి పాల్పడ్డారు. వారినుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినా వారు వెంటాడి రాకేష్ ను తీవ్రంగా గాయపర్చారు. అంతటితో ఆగకుండా యువకుడి ఒంటిపై ఉన్న బంగారు గొలుసు, ఉంగరాలు, డబ్బును దోచుకుని అక్కడ నుంచి పరారయ్యారు. రక్తం మడుగులో పడి ఉన్న యువకుడిని గుర్తించిన స్థానికులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలతోపాటు అధిక రక్త స్రావం కావడంతో గత ఎనిమిది రోజులుగా వైద్యులు వెంటిలేటర్ పై చికిత్స అందించారు. మృత్యువుతో పోరాడిన రాకేష్ బుధవారం తుది శ్వాస విడిచారు. సీసీ కెమరాల్లో నిక్షిప్తమైన దాడికి సంబంధించిన దృశ్యాలు వైరల్ గా మారడంతో పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. సీసీ కెమెరా ఆధారాలతో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు దృవీకరించలేదు. అయితే దారి దోపిడీతోపాటు హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాకేష్ బంధువులు వేడుకుంటున్నారు.

# ఆరోగ్య సమాజానికి పాటుపడాలి

**హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గిరిజన జిల్లా, పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్న మానుకోట జిల్లా ప్రజల నాడి పట్టుకుని ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు పాటుపడాలని హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. ఇటీవల ఎన్నికైన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ను ఆయుష్ వైద్యులు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్, హెూమియోపతి, డెంటల్ డాక్టర్లు రాచర్ల శ్రీనివాస్, డాక్టర్ కటకం చంద్రశేఖర్, డాక్టర్ గాదె కృష్ణారెడ్డి, డాక్టర్ కాలేరు మల్లికార్జున్, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాగేందర్ క్షీరసాగర, డాక్టర్ పెండేకర్ రాకేష్ ,డాక్టర్ గుంగ్రోత్ కుమార్, డాక్టర్ కరుణాకర్ లూనావత్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా మార్కెట్ పనులు పూర్తి చేయాలి

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**బిల్లుల చెల్లింపుల నిమిత్తం పూర్తయిన పనుల పరిశీలన**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిర్దేశిత గడువులోగా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ లో అధునాతనంగా నిర్మితమవుతున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.24 కోట్ల వ్యయంతో నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతున్నదని, గడువులోగా అట్టి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం వరంగల్ శంభునిపేట నాగమయ్య ఆలయం సమీపంలో నిర్మితమైన అంతర్గత సీసీ రోడ్డు, తెలంగాణ కాలనీ శంభునిపేటలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్, కరీమాబాద్ ప్రాంతంలో ఇటీవల నిర్మితమైన కమ్యూనిటీ హాల్ ను బిల్లుల చెల్లింపుల నిమిత్తం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కరీమాబాద్ కీర్తి బార్ వద్ద నిర్మించిన కల్వర్టు అప్రోచ్ రోడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రవి కిరణ్, ఏఈలు హబీబ్, ముజామిల్ ఖాన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**స్వానిధిలో 6 వేల మందికి అవకాశం..**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఎం స్వానిధి పథకంలో భాగంగా ఇప్పటికే నగర వ్యాప్తంగా 30 వేల మంది వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు అందజేసి దేశ వ్యాప్తంగా అగ్రగామిగా నిలిచామని గుర్తుచేసిన కమిషనర్, నగరవ్యాప్తంగా మరో ఆరు వేల మంది కొత్త వీధి వ్యాపారులను గుర్తించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. బ్యాంకర్ ల సేవలు వీధి వ్యాపారులకు అందజేయడానికి వారం పాటు నిర్వహించే క్యాంప్ లో రోజు వారీగా ఆయా బ్యాంక్ అధికారులు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని, మెప్మా నుంచి ఉపాధి కల్పన కోసం స్టీల్ బ్యాంక్ (బర్ధన్ బ్యాంక్- స్టీల్ పాత్రలు అద్దెకివ్వడం ద్వారా ఉపాధి పొందడం) ప్రారంభించు కోవడం జరిగిందని, ప్రతి డివిజన్ కు ఒక బర్ధన్ బ్యాంకు చొప్పున 66 డివిజన్ ల వ్యాప్తంగా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, టీపీఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కేంద్రం స్పందించాలి

**2వ రోజుకు చేరిన గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలపై కేంద్రం స్పందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. 7వ వేతన కమిటీలోని అనుకూల సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని హనుమకొండ పోస్టల్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సమ్మెతో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తపాల సేవలు స్థంభించి పోయి కోట్లాది లావాదేవీలు నిలిచిపోయాయని డివిజినల్ ప్రెసిడెంట్ మర్రి కొమురారెడ్డి తెలిపారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు మెడికల్ సౌకర్యం, గ్రాట్యూటీ, లీవ్ ఎన్ క్యాష్ మెంట్, సీనియారిటి ఇంక్రిమెంట్లు, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, తపాలశాఖను డిమాండ్ చేశారు. తొందరగా నిర్ణయం తీసుకోకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్ని రోజులైనా సమ్మె చేయడానికి వెనుకాడేది లేదని ప్రకటించారు. 2వ రోజు సమ్మెలో ఎస్.ఎల్లయ్య, కె.కిషన్ ప్రసాద్, ఎండీ.షఫీ, స్వరూపరాణి, సంవత్, ఐలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండ శివారులోని కేంద్రీయ విద్యాలయంలో 15వ వార్షిక క్రీడా ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వెల్కమ్ బ్యాండ్ తో కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆమె విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. క్రీడల్లో సమష్టిగా సాగుతూ విజయం సొంతం చేసుకోవడంతోపాటు చదువుల్లోనూ క్రమశిక్షణతో రాణిస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. యోగా, మెడిటేషన్, క్రీడలు బోధనలో భాగం కావాలని టీచర్ లకు సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శుభషిణి, శ్రీనివాస్, కవిత వెంకన్న విద్యార్థుల తల్లీ దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చలి చంపేస్తోంది

**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**మరో రెండు రోజులు ఇదే పరిస్థితి**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో చలి చంపేస్తోంది. కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతుండడంతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. నేడు, రేపు కూడా చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీనికితోడు ఆకాశం మబ్బులు పట్టి ఉంటోంది. మొన్న రాత్రి నుంచి నిన్న ఉదయం వరకు అత్యల్పంగా రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోద్కెంది. మెదక్‌లో 12.8, పటాన్‌చెరులో 13.2, ఆదిలాబాద్ 13.7, హకింపేట 14.5, రామగుండం 14.6, హనుమకొండ 15, దిండిగల్ 15.7, నిజామాబాద్ 16.5, హయత్‌నగర్ 16.6, హైదరాబాద్ 16.6, ఖమ్మం 17, నల్గొండ 17.4, భద్రాచలం 18, మహబూబ్‌నగర్ లో 18.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com